


## అన్నా, చెవిరెడ్డి గెలుపే లక్ష్యంగా ముమ్మరంగా ప్రచారం

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మే : 02 గురువారం సంపుటి : 28 సంచిక : 102

# ఆచరణకు సాధ్యం కానీ టీడీపీ అబద్ధపు హామీలు నమ్మి మోసపోకండి

## - నవరత్న పథకాలకు ధీటుగా మరే పార్టీ అలాంటి ఆచరణ సాధ్యమయ్యే పథకాలను ప్రవేశపెట్టలేరు



అగ్ని న్యూస్,గిద్దలూరు:ఆచరణకు సాధ్యం కాని టీడీపీ అబద్ధపు హామీలు నమ్మి మోసపోవద్దని జగనన్న ప్రవేశపెట్టిన నవరత్న పథకాలకు ధీటుగా మరే పార్టీ కూడా అటువంటి ఆచరణకు సాధ్యమయ్యే పథకాలను ప్రవేశపెట్టలేరని గిద్దలూరు వైసిపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సతీమణి కల్పనా రెడ్డి తెలిపారు. 17 వ వార్డులో నల్లబండ బజార్ కౌన్సిలర్ దొంత లక్ష్మీదేవి ఆధ్వర్యంలో సూరేపల్లి రామకృష్ణ ఇంటి వద్ద నుండి, వైసిపి నాయకులు, కార్యకర్తలతో బుధవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్పనా రెడ్డి మాట్లాడుతూ పార్టీలకు,రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మెహన్ రెడ్డి ప్రజలకు నవరత్నాల సంక్షేమ పథకాలు అందించారని, ఎటువంటి క్లిష్ట పరిస్థితుల్లో అయినా కూడా వెన్ను చూపని, మడమ తిప్పని నాయకుడు జగనన్నకు మీ ఆశీస్సులు ఉండాలని కావున జగనన్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందిన ప్రతి ఒక్కరు, గిద్దలూరు ప్రజల అభివృద్ధి కోసం, మంచి ఆరోగ్యం, సంక్షేమం కోసం జగనన్నను మరో సారి గెలిపించాలని,అంతేకాకుండా జగనన్న బలపరిచిన గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డికి, ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మీ ఆశీస్సులు తెలియజేయాలని కల్పనా రెడ్డి ప్రజలను, నాయకులను, కార్యకర్తలను, 2లో

## వైభవంగా చెన్నకేశవస్వామి రథోత్సవం



మార్కాపురం: మార్కాపురం ఇలవేల్పు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం స్వామి వారు శ్రీదేవి భూదేవి సమేతంగా రథం పై పురవీధుల్లో విహరించారు. రథోత్సవం కు వేలాదిమంది భక్తులు తరలి వచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ పెనుగొండ కేశవరావు, ధర్మకర్తలు గోపాలుని హరిహరరావు, గుంటక సుబ్బారెడ్డి, 2లో

## దేవరాజు గట్టు లో ఘనంగా

# తాటిపర్తి పుట్టినరోజు వేడుకలు



అగ్ని న్యూస్, పెద్దారవీడు: దేవరాజు గట్టు వైసీపీ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి తాడిపర్తి చంద్రశేఖర్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని కేక్ కటింగ్ చేసి తమ నాయకుడికి శుభాకాంక్షలను వైసిపి నాయకులు , కార్యకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వల్లెల ఈశ్వర్ రెడ్డి షేక్ జైలుద్దీన్ ,డీలర్ మెట్టు భాస్కర్ రెడ్డి, వైఎస్సార్సీపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రథోత్సవం లో అపశృతి



అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణం లో బుధవారం సాయంత్రం నిర్వహించిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి రథోత్సవం లో అపశృతి చోటు చేసుకుంది.పోలీసు స్టేషన్ పక్కన ఉన్న పాత భవనం ముందు వరండ స్లాబ్ కూలి పోవడం వల్ల నలుగురికి గాయాలయ్యాయి. పోలీసులు వెంటనే క్షతగాత్రులను జిల్లా వైద్యశాలకు తరలించారు. సంఘటన స్థలాన్ని డిఎస్పీ బాల సుందరరావు పరిశీలించారు.

## అన్నా, చెవిరెడ్డి గెలుపే లక్ష్యంగా ముమ్మరంగా ప్రచారం

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం: వైఎస్ఆర్సిపి ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు గెలుపే లక్ష్యంగా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బుధవారం మార్కాపురం పట్టణంలోని 14వ బ్లాక్ లో వైఎస్ఆర్సిపి మహిళా నాయకురాలు డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, వైఎస్ఆర్సిపి నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సి యం జగన్ మోహన్ రెడ్డి పథకాల ద్వారా ప్రజలకు చేసిన మేలుని వివరించి వైసిపి అభ్యర్థులను అధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు.

## ఆచరణకు సాధ్యం కానీ టీడీపీ అబద్ధపు హామీలు నమ్మి మోసపోకండి

మొదటి పేజి తరువాయి

అభిమానులను కోరారు. ముందుగా గిద్దలూరు టౌన్ 17 వ వార్డుకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా ప్రతినిధులు పులమాలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం నల్లబండ బజార్ 17 వ వార్డు లోని ప్రతి గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి ఐదేళ్ళ పాలనలో అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సతీమణి కల్పనా రెడ్డి , సోదరిమని పద్మావతి, వార్డు నాయకులు, సూరేపల్లి రామకృష్ణ, శాషావలి, నూరు , అద్దంకి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా చెన్నకేశవస్వామి రథోత్సవం

మొదటి పేజి తరువాయి

సూరె సురేంద్ర,పిన్నిక చక్రపాణి, ఈఓ గొలమారు శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఉత్సవరుులో గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు, మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ,పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు. డియస్పీబాల సుందరరావు, సిఐ ఆవుల వెంకటేశ్వర్లు నేతృత్వంలో పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

## ప్రచారంలో నాగార్జున రెడ్డి కుటుంబ సభ్యులు



అగ్ని న్యూస్,గిద్దలూరు:మండల కేంద్రము రాచర్ల గ్రామంలో గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సోదరి కుందూరు పద్మావతి ఇంటి ఇంటి కి ప్రచారం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డికి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి కి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాచర్ల వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కృష్ణంశెట్టి పల్లి లో వైకాపా నాయకుల ప్రచారం



అగ్ని న్యూస్, గిద్దలూరు: ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి అధిక మెజార్టీ తో గెలిపించాలని ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం గిద్దలూరు మండలం కృష్ణంసెట్టి పల్లి గ్రామపంచాయతీ లోని( అక్కల్ రెడ్డిపల్లి) గ్రామంలో గిద్దలూరు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి ప్రజా నాయకులు కేపీ నాగార్జున రెడ్డిని, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల వైసీపీ కన్వీనర్ పులి రామకృష్ణ రెడ్డి, ముత్యాలపాటి రంగనాయకులు, పెరమారెడ్డి నరేంద్రరెడ్డి, గ్రామ సర్పంచ్ దాసరి ఎలిజబిత్, ఎంపీటీసీ నరాల వెంకటసుబ్బమ్మ, అంబటి అంకిరెడ్డి, కంపెనీ కోటీశ్వరుడు, పానం సుబ్బారెడ్డి, నాగిరెడ్డి పుల్లారెడ్డి, కె .ఖాదర్ రెడ్డి అన్న, కోరెడ్డి కాశిరెడ్డి, దాసరి అబ్రహం, నర నారాయణ రెడ్డి,వెంకట్ రెడ్డి, నాలి రమణ, నర మాధవ రెడ్డి, పాణ్యం కోటేశ్వర్ రెడ్డి, నాయకులు, స్థానిక పంచాయతీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## 14 మంది వాలంటీర్లు రాజీనామా



అగ్ని న్యూస్, పెద్దారవీడు: ఓ అక్కా.. ఓ చెల్లి.. ఓ అవ్వా.. ఓ తాతా అంటూ ఒకటో తేదీ ఉదయాన్నే తలుపు తట్టి చిరునవ్వుతో ఫించన్ అందించే పరిస్థితికి గొబ్బురు గ్రామం లో బుధవారం బ్రేక్ పడింది. సీఎం జగన్ ఆలోచనల్లోంచి పుట్టి.. ఎండనకా వాననకా,ఆఖరికి కరోనాను సైతం లెక్క చేయకుండా నాలుగన్నరేళ్లు నిర్విరామంగా విధులు నిర్వహించారు వాలంటీర్లు. అలాంటి వ్యవస్థకు ఆటంకాలు కలగజేయాలని కుట్ర కార్యరూపం దాల్చింది. పెన్షన్ దారులు మండుటెండలో మళ్లీ క్యూలు కట్టాల్సిన పరిస్థితిని తెచ్చి పెట్టింది. బుధవారం పెద్దారవీడు మండలం గొబ్బూరు గ్రామం లో 14 మంది వాలంటీర్లు మండల ఎంపీడీవో అధికారికి రాజీనామాలు అంద చేశారు. ఈ సందర్భంగా గ్రామ వాలంటీర్లు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజలలోకి తీసుకునే వెళ్ళే అదృష్టం సీఎం జగన్ మాకు ఇచ్చారు. కానీ, మాజీ ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు మమ్మల్ని అనేక విధాలుగా మానసికంగా హింసించారు. పేదలకు, లబ్ధిదారులకు సేవ చేస్తుంటే.. స్లీపర్ సెల్స్ అని అపవాదు చేశారు. ఇప్పుడు ఇలా విధులకు ఆటంకాలు విధించారు. మళ్లీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుంటాం. అప్పుడే విధుల్లో చేరతాం అని గోబ్బురు గ్రామ వలంటీర్లు శపథం చేశారు. ప్రజలు అన్ని చూస్తున్నారు. మళ్లీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి ఓటేసి గెలిపించుకునే దిశగా అడుగులేస్తున్నారని వలంటీర్లు అన్నారు. గోబ్బురు గ్రామ పరిధిలోనే కాక రాష్ట్రంలో పలుచోట్ల వాలంటీర్లు స్వచ్ఛందంగా తమ విధులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు . ఈ కార్యక్రమంలో కుర్రా నాగ వెంకటేశ్వర్లు, అంగిరేకుల వెంకటనారాయణ, గోతం బాలరాజు, బోధనపు పెద్దిరెడ్డి, పొడతరపు వెంకటేశ్వర్లు, మాకం దేవరాజు, వెన్నా వేంకటేశ్వర రెడ్డి, వంగపాటి వెంకట రవనమ్మ, అంగిరేకుల రాజమ్మ, గుంటు మస్థానమ్మ, గొలమారి సరస్వతి, దొండపాటి నవీన్, యాంపాటి పిచ్చిరెడ్డి, వెన్న వెంకటేశ్వరరెడ్డి, పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## కలుజువ్వలపాడు లో

# ఇంటింటికి మన కందుల



అగ్నిన్యూస్,తర్లుపాడు: మండలంలోని కలుజువ్వలపాడు గ్రామంలో ఇంటింటికి మన కందుల ఎన్నికల ప్రచారం కందుల రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డిని, ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తర్లుపాడు మండలం తెలుగుదేశం నాయకులు, కలుజువ్వలపాడు గ్రామ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## చిన్నారులందరికి టీకాలు అందేలా చూడాలి



అగ్ని న్యూస్,పెద్దారవీడు: చిన్నారులందరికి టీకాలు అందేలా చూడాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హరినాథ్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దేవరాజు గట్టు సచివాలయంలో బుధవారం జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంను కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హరినాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా హరినాథ్ మాట్లాడుతూ వేసవికాలం కావున ఏడు గంటలకల్లా వ్యాక్సిన్ తీసుకొని 9 గంటల లోపు పిల్లలందరికీ వ్యాక్సిన్ అందే విధంగా కృషి చేయాలని తెలిపారు. అదేవిధంగా ఈ వ్యాక్సిన్ వేయటం మూలంగా ఈ వ్యాధికి చిన్నారి దూరంగా ఉండవచ్చు అని చిన్నారుల తల్లిదండ్రులకు వివరించాలని తెలిపారు. సచివాలయం ఆరోగ్య కార్యకర్త మల్లేశ్వరి కి తగు సూచనలు చేసి రికార్డులు పరిశీలించారు. గ్రామంలో ఉన్న గర్భిణీ స్త్రీలను త్వరితగతిన గుర్తించి నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సుభాని పాల్గొన్నారు.

# రథోత్సవానికి సి ఐ ఆధ్వర్యంలో బందోబస్తు



అగ్ని న్యూస్,మార్కాపురం: శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి రథోత్సవం లో భాగంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మార్కాపురం సి ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పట్టణ ఎస్ఐ రెహమాన్, గ్రామీణ ఎస్ఐ వెంకటేశ్వర్లు నాయక్ తో పాటు సబ్ డివిజన్ పరిధిలోని పలువురు ఎస్ఐ లు, కానిస్టేబుల్స్, హెూం గార్డ్లు పాల్గొన్నారు.

# నూర్జహాన్ బేగం ఆధ్వర్యంలో పొదిలిలో ప్రచారం



అగ్ని న్యూస్,పొదిలి: పట్టణంలోని 4 వ సచివాలయం పరిధిలో 18వ వార్డ్ లో పొదిలి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ నూర్జహాన్ బేగం ఆధ్వర్యంలో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వైసీపీ మార్కాపురం అసెంబ్లీ అభ్యర్థి అన్నా రాంబాబుకు ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలి అని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్. నూర్జహాన్ బేగం, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# అక్రమ మద్యం పట్టివేత

అగ్ని న్యూస్,బేస్తవారిపేట: అక్రమం మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు మండల ఎస్సై బి నరసింహా రావు బుధవారం తెలిపారు. మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారంతో ఎస్సై సంఘటన స్థలానికి వెళ్లి మద్యం విక్రయిస్తున్న వ్యక్తి వద్ద నుండి 21(180 ఏం.ఎల్) క్వాటర్ బాటిళ్లను స్వాధీనం చేసుకునట్టుగా తెలిపారు. ఎవరైనా మద్యం అమ్మినా, నిలువ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే

# ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయండి

**- ఇంటింటి ప్రచారంలో 14వ వార్డు కౌన్సిల్ భర్త నాసరి శ్రీనివాసులు**



అగ్ని న్యూస్,గిద్దలూరు: మరో ఐదు ఏళ్ల పాటు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసీపీ వైసీపీ అభ్యర్థులను ఆశీర్వదించాలని పి ఆర్ కాలనిలోని 14 వవార్డు కౌన్సిలర్ సుభాషిని భర్త నాసరి శ్రీనివాసులు అన్నారు. నగర పంచాయతీలోని పిఆర్ కాలనీలో బుధవారం వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్లు లింగమయ్య, పోతుగంటి బాలయ్య, కాశీ నాయక్, తుపాకుల తిరుపతి, బా రెడ్డి రమణారెడ్డి, తిరుపతి రెడ్డి, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 3న పవన్ కళ్యాణ్ బహిరంగ సభను జయప్రదం చేయండి

**- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల**

అగ్ని న్యూస్, గిద్దలూరు: పట్టణంలో 3వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 3.00 లకు జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పట్టణానికి విచ్చేసి పాల్గొననున్న బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి కోరారు.మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో గిద్దలూరు ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాసరెడ్డి లను బలపరుస్తూ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నుండి జయరామ్ లాడ్జి వరకు రోడ్ షో నిర్వహించి అనంతరం బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని గిద్దలూరు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గ ప్రజలు శుక్రవారం నాడు మధ్యాహ్నం 3.00 గంటలకు జరిగే పవన్ కళ్యాణ్ రోడ్ షో కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని ఆయన కోరారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)